హే గణ గణ గణ గణ గణ గుండెలలో జేగంటలు మోగెను
రక్కసి మూకలు ముక్కలు ముక్కలయ్యేలా
హే గణ గణ గణ కన్నులలో కార్చిచ్చులు రేగెను చీకటి చీకటి నెర్రగ రగిలించేల
ఒర దాటగ నీకత్తి పగవాడిపాల విత్తి సహనమ్మిక సరిపత్తీ గర్జించర ఎలుగెత్తి
ఎవ్వడురా ఎదతాకిరా అని అనగానే అవురౌరా అందువు ఆపదకే ఆపదవవుతావురా

పల్లవి: వీడంటే మన నీడే కదరా లెగురా లెగురా ముందుకు పదరా
వేటంటే మన బాటే కదరా కయ్యానికి సయ్యందాం పదరా |2|

నీ జబ్బ చరిస్తే ఆ దెబ్బకి దెయ్యం దడిసి తడి బొబ్బొకటేస్తే
నీ ఆకాశం అవిసి జేజేలే జైకొడతారంతే
సింగం నువ్వై జూలిదిలిస్తే ఎంతమందైనా జింకల మందే
మీసం రువ్వే రోషం జూస్తే యముడికి ఎదురుగ నిలబడినట్టే
ఉసురుండదు ఉరకలు పెట్టందే

పిడుగల్లె నీ అడుగే పడితే పిడికెడు పిండే కొండ
నీపై దాడికి దిగితే మిడతల దండే దుండగులంతా
పెరవాడిని పొలిమేరలు దాటేలా తరమకుండా
అలుపంటూ ఆగదు కదరా జరిగే యుద్ధఖాండ
భారతజాతి భవితకు సాక్ష్యం ఇదిగోరా మన జెండా||పల్లవి||

తారారార తారారార.....ర....

వీడంటే మన నీడే కదరా లెగురా లెగురా ముందుకు పదరా
వేటంటే మన బాటే కదరా కయ్యానికి సయ్యందాం పదరా |2|

www.telugulyrics.org